అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 12 నవంబర్ 2025 పేజీలు : 04

ఆధ్యాత్మిక భక్తి భావం చాటేలా సత్యసాయి శతజయంతి జరగాలి

అసౌకర్యానికి ఆస్కారం ఇవ్వకండి : రాష్ట్ర రెవెన్యూ, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్

సమావేశంలో పాల్గొన్న మంత్రులు , ఎమ్మెల్యేలు , కలెక్టర్, డి ఐ జి, ఎస్పీ తదితరులు

హాజరైన శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు

పుట్టపర్తి, నవంబర్ 11, ప్రభాతవార్త

భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యానికి ఆస్కారం ఇవ్వకుండా అధికారులు సిబ్బంది పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ సత్యసాయి జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ సూచించారు. మంగళవారం ఉత్సవాల ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల బృందం రాష్ట్ర రెవెన్యూ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ బి. కె.పార్థసారథి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ప్రజా ప్రతినిధులు స్థానిక సాయి ఆరామంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా అధికారులు, శ్రీ సత్య సాయి ట్రస్ట్ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రుల బృంద చైర్మన్ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను పూర్తి చేయడమే అంతిమ లక్ష్యం కావాలన్నారు. ఆధ్యాత్మికత, భక్తిభావం, శాంతి, ప్రేమ చాటేలా ఉత్సవాలను నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారని, ఆ మేరకు ఎక్కడ ఎటువంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లను పూర్తి చేసేలా అధికారులు సమన్వయంగా కృషి చేయాలని సూచించారు. ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని పుట్టపర్తి పట్టణంలో శుభ్రత, ట్రాఫిక్ నిర్వహణ మరియు నీటి, విద్యుత్ సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. అలాగే సమావేశంలో ట్రస్టు సభ్యులు సూచించిన సలహాలు, సూచనలు కూడా దృష్టిలో ఉంచుకొని సమన్వయంగా కార్యక్రమ విజయవంతానికి కృషి చేయాలని మంత్రి పేర్కొన్నారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ముందుగానే లోటుపాట్లను సరిదిద్దుకొని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. భక్తులకు ఏర్పాటు చేసే వసతి, తాత్కాలిక మరుగుదొడ్లు, వాహనాల పార్కింగ్ తదితర అంశాలలో పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. చిత్రావతి ట్యాంక్ బండ్ పై జంగిల్ క్లియరెన్స్ చేసి అభివృద్ధి చేయాలన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి, ప్రధానమంత్రి పర్యటనకు తగిన విధంగా ప్రతి అంశం పకడ్బందీగా అమలవ్వాలని సూచించారు. జిల్లా వైద్యాధికారులు, సూపరింటెండెంట్లు, వైద్య సిబ్బందితో మాట్లాడి వేడుకలకు విచ్చేసే భక్తులు, ప్రముఖులు, వృద్ధులు, మహిళలు, పిల్లలకు తగిన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండాలన్నారు. ముఖ్యమైన పరిసర ప్రాంతాల్లో 24 గంటల అంబులెన్స్ సేవలు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్‌లు, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, సమీప ఆసుపత్రులు, ముఖ్యంగా శ్రీ సత్యసాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ప్రభుత్వ ఆసుపత్రి, మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిరంతర విధుల్లో ఉండాలని, భద్రతా కారణాల దృష్ట్యా ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు ప్రతి విభాగంలో ఏర్పాటు చేసి వైద్య సిబ్బంది నిరంతర పహరాలు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే ప్రధానమంత్రి విచ్చేసే సందర్భంలో ఎటువంటి వైద్య అత్యవసర పరిస్థితులు తలెత్తినా తక్షణ స్పందన ఇవ్వగల మొబైల్ మెడికల్ యూనిట్లు సిద్ధంగా ఉంచాలన్నారు . వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ మాట్లాడుతూ, పండుగ వాతావరణంలో శత జయంతి వేడుకలు అధికారికంగా జరపాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ వేడుకల నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు. ముఖ్యంగా నవంబర్ 17 నుంచి 23 వరకు వివిధ ప్రముఖులు వస్తున్న నేపథ్యంలో ఈ వేడుకలను అత్యంత ఘనంగా ఆధ్యాత్మిక వైభవానికి తగిన రీతిలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ, ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందున ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని

మిగతా 3లో...

డ్వాక్రా బజార్ పోస్టర్లు ఆవిష్కరించిన మంత్రుల బృందం

పుట్టపర్తి (కలెక్టరేట్), నవంబరు 11, ప్రభాతవార్త

శ్రీసత్య సాయి బాబా శత జయంతి సందర్భంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో అఖిల భారత డ్వాక్రా బజార్ 2025 ప్రచార వాల్ పోస్టర్లను రాష్ట్ర రెవెన్యూ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డిలు, రాష్ట్ర రవాణా ఆర్ అండ్ బి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి కృష్ణబాబు, రాష్ట్ర పర్యాటక యువజన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, డిఐజి షిమోషి బాజ్పై, ఎస్పీ ఎస్ సతీష్ కుమార్, జెసి మౌర్య భరద్వాజ్, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, ఎమ్మెస్ రాజులతో కలిసి మంత్రుల బృందం ఆవిష్కరించింది. స్థానిక శిల్పారామంలో ఈనెల 15 నుండి 25 వరకు స్వయం సహాయక సంఘాలు మరియు గ్రామీణ కళాకారులు తయారుచేసిన చేనేత హస్త కళలు మరియు ఆహార ఉత్పత్తుల ప్రదర్శన హస్తకళలు, గృహ అలంకరణలో చేనేత ఉత్పత్తులు డ్వాక్రా బజార్లో అమ్మకాల నిమిత్తం స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుంది. అలాగే ప్రతిరోజు సంగీత నృత్య ప్రదర్శనలు శిల్పారామంలో ఉచితంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక అధికారి నరసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా బజార్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మంత్రుల బృందం

కళ్యాణదుర్గంలో 8వేల కోట్లతో 800 మెగావాట్ల గాలిమర్ల పరిశ్రమలు ఏర్పాటు

- ఎకోరన్ దేశ్ రాజ్ సోలార్ ఎనర్జీ కంపెనీ ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన
- కనిగిరి నుంచి ముఖ్యమంత్రి చేతుల మీదుగా గాలి మరలు, సోలార్ ప్రాజెక్టులకు వర్చువల్ శంకుస్థాపన
- వీడియో ద్వారా అధికారులతో కలిసి వీక్షణం - పరిశ్రమలు స్థాపించి, ఉద్యోగ, ఉపాధి కల్పన లక్ష్యం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

కనిగిరిలో ముఖ్యమంత్రి విద్యుత్ ప్రాజెక్టులకు వర్చువల్ శంకుస్థాపన కార్యక్రమాన్ని తిలకిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం,నవంబర్ 11 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఎకోరన్ సంస్థ ఆధ్వర్యంలో దేశ్ రాజ్ సోలార్ ఎనర్జీ ప్రయివేట్ లిమిటెడ్, ఓ2 పవర్ ఎస్జీ ప్రయివేట్ లిమిటెడ్, బ్రెయిట్ ఫ్యూచర్ కంపెనీలు 8వేల కోట్ల పెట్టుబడులతో 800 వందల మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన కోసం గాలిమరలు, సోలార్ ఏర్పాటు చేయడానికి ముందుకు రావడం ప్రశంసనీయమని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కనిగిరిలో రాష్ట్రవ్యాప్త పరిశ్రమల ఏర్పాట్లు వర్చువల్ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆయా కంపెనీ ప్రతినిధులతో కలిసి మాట్లాడుతూ నియోజకవర్గంలోని కంబదూరు, శెట్టూరు మండలాల్లో ఈ పరిశ్రమల ఏర్పాటుకు కృషి జరుగుతోందని అన్నారు. జనవరి 2027 నాటికి విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించేందుకు కంపెనీలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కంపెనీల ద్వారా నియోజకవర్గంలోని సుమారు1200 మందికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు రానున్నట్లు తెలిపారు.తిమ్మసముద్రం ఎమ్ ఎస్ ఎమ్ ఈ పార్కు అభివృద్ధి సాగుతోందని, ఇప్పటికే పలు పరిశ్రమలు ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలోఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటు చేయలేదని, పెట్టుబడులు పెట్టే వారిని బెదిరించి ఇబ్బందులు పెట్టారన్నారు. సాంకేతిక పరిజ్ఞానానికి పెద్ద పీట వేసి పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా 87 చోట్ల ఒక్క రోజే పలు పరిశ్రమలకు శంకుస్థాపనలు, ఎమ్ ఎస్ ఎమ్ ఈ పార్కుల ఏర్పాటును కనిగిరి నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించడం శుభ పరిణామమని అన్నారు. ప్రతి కుటుంబం నుండి ఒక పారిశ్రమికవేత్తను తయారు చేయాలని సంకల్పంతో కొత్త పారిశ్రామికవేత్తలను సీఎం చంద్రబాబు నాయుడు ప్రోత్సహించడం నిరుద్యోగులకు శుభ పరిణామమని అన్నారు. దేశంలోనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం పెట్టుబడులకు స్వర్గదామంగా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కృషి సాగుతోందని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సహకరిస్తున్నందునే నేడు రాష్ట్రం లో పెట్టుబడులు పెట్టేందుకు ఔత్సాహిక పారిశుకవేత్తలు ముందుకు వస్తున్నారని అన్నారు.కళ్యాణదుర్గం నియోజక వర్గంలోని తిమ్మసముద్రంలో ఎమ్ ఎస్ ఎమ్ ఈ పార్కు అభివృద్ధికి అక్కడ మౌళిక వసతుల కల్పనకు కూడా నిధులు వచ్చాయని, పలు పరిశ్రమలు కూడా అక్కడ ఏర్పాటు కాబోతున్నాయని తెలిపారు. బి టి పికుందుర్పి బ్రాంచ్ కెనాల్ పనులు పూర్తి చేస్తాం బీటీపీ కుందుర్పి బ్రాంచ్ కెనాల్ కాలువ పనులను లోకేష్ బాబు తెలుగుదేశం ప్రభుత్వమే పూర్తి చేస్తుందని కనకదాస జయంతి వేడుకల్లో చెప్పారని, త్వరలోనే పూర్తి చేసి నీళ్లు తీసుకువచ్చి కళ్యాణదుర్గం ప్రాంతాన్ని కృష్ణా జలాలతో సస్యశ్యామలం చేస్తామని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, మున్సిపల్ ఇంచార్జ్ చైర్మన్ పూజారి తిమ్మప్ప, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వై పి రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయ లక్ష్మీదేవి, మండల కన్వీనర్ గోళ్ళ వెంకటేశులు, రాష్ట్ర యాదవ సంఘం నాయకులు కుబేర్ యాదవ్, ఆర్డీవో వసంత బాబు, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్, విద్యుత్ శాఖ డి ఈ రాజశేఖర్ పాల్గొన్నారు.

ఆగని దందా..ఆపే దమ్ముందా..?

- కళ్లెదుటే కాటాలో మోసం.. ఎదిరించలేని పేదల దైన్యం..!
- పలుకుబడికి జడిసి పట్టించుకోని అధికారులు

చౌక బియ్యం కోసం పేదల తాపత్రయం

యాడికిలో 10 కిలోల రాయి, డబ్బా తూకంతో 35 కిలోల బియ్యం

అధికారి పరిశీలనలోనే 20 కిలోలకు 18.420 కిలోలు తూగిన తూకం

తాడిపత్రి, నవంబరు 11, ప్రభాతవార్త

జిల్లాలో చాలా వరకు రేషన్ దుకాణాలను బినామీలు నిర్వహిస్తుండటంతో అక్రమాలకు అంతే లేకుండా పోతోంది. కొందరు డీలర్లు కార్డుదారుల కళ్లెదుటే కాటాలో మోసం చేస్తున్నా ఎదురించలేని దైన్య పరిస్థితి వారిది. కొందరు డీలర్ల రాజకీయ పలుకుబడికి జడిసి అధికారులు కూడా పట్టించుకోక పోవడంతో వారు ఆడింది ఆట..పాడింది పాటగా సాగుతోంది. తాము చేసే దందాను ఆపే దమ్ము ఎవరికీ లేదనే ధైర్యంతో లబ్ధిదారుల కళ్లెదుటే కొందరు డీలర్లు తూకాల్లో మోసాలకు పాల్పడుతున్నారు. తూనికలు కొలతల శాఖ అధికారులు ఇలా దాడులు చేసి అలా వెళ్లగానే తిరిగి కాటాల మీద అదనపు బరువులు ఉంచి కార్డుదారుల బియ్యాన్ని కళ్లెదుటే కొట్టేస్తున్నారు. ఇదేమని ఎవరైనా ప్రశ్నిస్తే తమకు కూడా 50 కిలోలకు బదులు 48 కిలోలే వస్తుంటే ఆ లోటును తామెలా పూడ్చుకోవాలని గడుసుగా సమాధానమిస్తున్నారు. బియ్యం గోదాము నుంచే కార్డుదారుల బియ్యంలో కోత పడుతోందనేది బహిరంగ రహస్యమే. వీటిని సాకుగా చూసి ఎవరికి తోచిన రీతిలో వారు పేదల బియ్యాన్ని దోచేస్తున్నారు.

ప్రతి నెలా సుమారు 1,089 క్వింటాళ్ల బియ్యం బొక్కేస్తున్నారు..!

తాడిపత్రి నియోజకవర్గంలోని తాడిపత్రి, యాడికి, పెద్దవడుగూరు, పెద్దపప్పూరు మండలాల్లో మొత్తం 207 చౌక దుకాణాలున్నాయి.ఈ దుకాణాల పరిధిలో 87,119 రేషన్ కార్డులుండగా 2,68,448 మంది చౌక లబ్ధి పొందుతున్నారు. చాలా వరకు చౌకదుకాణాల్లో ప్రతి కార్డుదారుని నుంచి 1 కిలో నుంచి 1.5 కిలోల బియ్యాన్ని డీలర్లు నొక్కేస్తున్నారు. ఆ లెక్కన 87,119 కార్డుల నుంచి దాదాపు 1,089 క్వింటాళ్ల చౌక బియ్యాన్ని డీలర్లు బొక్కేస్తున్నారు. వీటిని నల్లబజారుకు తరలించి కిలో రూ. 15 లు వంతున సొమ్ము చేసుకుంటున్నారు. ఆ వంతున ప్రతి నెలా 16.33 లక్షలు, ఏడాదికి రూ.1.96 కోట్లు కొల్లగొడుతున్నారు. కాటాల మీద అదనపు భారాలను గాని, డబ్బాలను గాని ఉంచి తూకంలో మోసం చేస్తున్నా కార్డుదారులు ఇదేమని ప్రశ్నించలేని దైన్య పరిస్థితి పల్లెల్లో నెలకొంది. ఎవరైనా చైతన్యవంతులైన యువతో, మహిళలో ఇదేమని ప్రశ్నిస్తే మాకు కూడా సంచుల్లో 48 కిలోలే వస్తున్నాయి..మేమెవరితో చెప్పుకోవాలని కొందరు డీలర్లు కరుకుగా సమాధానమిస్తున్నారు. చేసేది లేక లబ్ధిదారులు గొనుక్కుంటూనే వచ్చిన కాటికి చౌక బియ్యాన్ని తీసుకొని పోతున్నారు. ఇటీవల యాడికిలో తూనికలు కొలతల శాఖ అధికారులు దాడులు చేసి ఒకటి అరా కేసులు రాసి అలా వెళ్లారో లేదో ఇలా తిరిగి కాటాలపై డబ్బాలు దర్శనమివ్వడం దందా ఏ స్థాయిలో ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఇక అంత్యోదయ కార్డుదారుల పరిస్థితి అయితే మరింత దయనీయంగా మారింది. ఇలా ప్రతి నెలా వెయ్యి క్వింటాళ్లు కార్డుదారుల నుంచి దోచుకుంటుంటే ఏడాదికి 12 వేల క్వింటాళ్లకు పైగా చౌక బియ్యం పక్కదారి పడుతున్నాయి. ఈ దందాను ఆపే దమ్ము ఎవరికీ లేకపోవడం శోచనీయం

పట్టించుకోని పౌరసరఫరాల శాఖ

సాంకేతిక పరిజ్ఞానంతో కొందరు డీలర్లు తమ ఎలక్ట్రానిక్ కాటాల్లో కిలోకు 150 నుంచి 200 గ్రాముల తరుగు పెడుతున్నట్లు వాదనలు వినిపిస్తున్నాయి. మరి కొందరు రేకు డబ్బాలతో సహా బియ్యాన్ని తూకం వేసి లబ్ధిదారులకు ఇస్తుండటంతో 1.5 కిలోలకు పైగా బియ్యాన్ని కార్డుదారులు నష్టపోతున్నారు. మరి కొందరు డీలర్లు కాటాపై చక్కెర ప్యాకెట్‌నో, సంచిలో కట్టిఉంచిన కిలో బియ్యాన్నో కాటాపై ఉంచి లబ్ధిదారులకు తక్కువ తూకం బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారు. ఇటీవల తూనికలు కొలతల శాఖ అధికారులు దాడులు నిర్వహించినప్పుడు 20 కిలోలకు 1.580 కిలోల బియ్యం తక్కువ రావడంతో కేసు నమోదు చేయడం, ఓ చోటా నాయకుడు సదరు డీలరుకు వత్తాసుగా ఆ అధికారితో వాదనకు దిగడం విశేషం. ఏ చౌక దుకాణంలో చూసిన డబ్బా తూకం, కాటాలపై అదనపు బరువు దర్శనమిస్తుండటం సర్వ సాధారణంగా మారింది. ఇదంతా అధికార యంత్రాంగానికి తెలియనిది కాదు. తూనికలు కొలతల శాఖ, పౌరసరఫరాల శాఖ, రెవెన్యూ శాఖలు సమన్వయంతో బియ్యం నొక్కేస్తున్న వైనంపై దృష్టి సారిస్తే ప్రభుత్వ ఆశయం ప్రజలకు చేరుతుంది. అధికారులు తెలిసీ తెలియనట్లు నటిస్తుండటంతో సామాన్యులు నష్టపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ బియ్యం దందాపై దృష్టి సారించి నిత్యావసరాల పంపిణీలో అవకతవకలకు పాల్పడుతున్న డీలర్లపై తగిన చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

కష్టపడిన ప్రతి టిడిపి కార్యకర్తను గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటా

- 20 సంవత్సరాలు నాతోపాటు ప్రయాణం చేశారు - కష్టనష్టాల్లో తోడుస్తున్నారు
- కార్యకర్తలు చేసే ప్రతి కష్టం గుర్తిస్తా - యూనిట్, క్లస్టర్, బూత్ కన్వీనర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట

ప్రమాణ స్వీకార కారం చేస్తున్న యూనిట్, క్లస్టర్, బూత్ కన్వీనర్‌లు

కదిరి, నవంబర్ 11 ప్రభాతవార్త

కష్టపడిన ప్రతి టిడిపి కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటానని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని మదనపల్లి రోడ్డు లోనీ పివిఆర్ ఫంక్షన్ హాల్ లో నూతనంగా ఎన్నికైన క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్ లు ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా వారిని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఘనంగా సత్కరించారు. అంతకుముందు టిడిపి జెండాను ఆవిష్కరించి స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ రాజకీయాలు మారినాయి విధానాలు మారినాయి ప్రజల ఆలోచనకు అనుగుణంగా మన నాయకత్వంలో మార్పు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. టిడిపి కార్యకర్తలు డబ్బు అపేక్షతో అధికార అపేక్షతో పని చేయలేదన్నారు. 20 సంవత్సరాలు నాతో పాటు నియోజవర్గంలో ప్రయాణం చేశారు. కష్టాల్లో ఉన్న నష్టాల్లో ఉన్న నాతోనే ఉన్నారు .ప్రజల పక్షాన పోరాడిన తత్వం గల పార్టీ టిడిపి పార్టీ అని తెలిపారు. క్లస్టర్ యూనిట్, బూత్ కన్వీనర్లు ఆశించేది గుర్తింపు గౌరవం మాత్రమే అని అందుకు అనుగుణంగా వారిని ఘనంగా సత్కరించామన్నారు. సాంకేతికత అనేది రాజకీయాల్లో ఒక భాగమైన పరిస్థితి అని ఇది మనందరం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నియోజకవర్గంలో 90,000 పైచిలుకు సభ్యత్వాలు ఉన్నాయంటే ఇది మన అందరం సాధించిన ఘనత అన్నారు. ఐవిఆర్ఎస్ అనేది పార్టీ ఆచరిస్తున్న విధానమని కష్టపడిన వారందరికీ సముచితమైన స్థానం కల్పిస్తామన్నారు. అపోహలకు గురి కావద్దండి మీ కోసమే బతుకుతా మీతోనే ప్రయాణం సాగిస్తానన్నారు. ఎవరి పైన కోపం ద్వేషం లేదన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మన అందరిపై బాధ్యత ఉందని అందరికీ మంచి చేస్తేనే రాజకీయ మనుగడ ఉంటుందని బలంగా ఆశిస్తున్నాను అన్నారు. మన ఊరి కోసం కష్టపడాలి మన ఊరు అభివృద్ధి కోసం పాటుపడాలి అనే నినాదంతో ముందుకు వెళుతున్నాను అన్నారు. నియోజవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. రాయచోటి రోడ్డును పూర్తి చేశామన్నారు. జగన్మోహన్ రెడ్డి చేసింది శూన్యం అని మనం అధికారంలోకి రాగానే తలుపుల మండలంలోని చెరువులకు నీళ్లు ఇచ్చామన్నారు. గత పాలకులు గ్రామాలలో ఈజీఎస్ కింద కంకర వేసి బిల్లులు చేసుకుని వెళ్లిపోయారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి ఆ రోడ్లను పూర్తి చేస్తామన్నారు. తప్పిదం మనది కాదు గత పాలకూలది అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల పాలిటెక్నిక్ కళాశాల అసంపూర్తి భవనాలు పూర్తి చేసి వచ్చే అకాడమిక్ సంవత్సరానికి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. త్వరలోనే బైపాస్ రోడ్డును పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడిన మాటలను కొందరు తప్పుడుగా అర్థం చేసుకుని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అలాంటివారు అన్ని పార్టీల్లో ఉంటారన్నారు. కార్యకర్తలు చేసే ప్రతి కష్టం గుర్తిస్తానని నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పతంలో నడిపిస్తానని ఇది నా ముందున్న లక్ష్యం అని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు పహీద్ హుస్సేన్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి వి పవన్ కుమార్ రెడ్డి , టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఓఎంసీలో నిజ నిర్ధారణకు కదలిన బృందం

బి ఐ ఓ పి మైనింగ్ లీజుల్లో సరిహద్దులను పరిశీలిస్తున్న డైరెక్టర్

ఓఎంసీ మైనింగ్ ప్లీజ్ ల్లో సరిహద్దులను పరిశీలిస్తున్న బృందం

డి.హిరెహాళ్ నవంబరు 11 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ పరిధిలోని అనంతపురం జిల్లా డి.హిరెహాళ్ మండలంలోని గాలి జనార్దన్ రెడ్డికి చెందిన ఓబులాపురం మైనింగ్ లో జరిగిన అక్రమాలను నిగ్గు తేల్చేందుకు నిజనిర్ధారణ బృందం సభ్యులు ఓఎంసీ లీజుల్లో తనిఖీలు చేపట్టారు. మంగళవారం సర్వే ఆఫ్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ డైరెక్టర్ ఆర్.కూర్మానాథ్ ఆధ్వర్యంలో సర్వే ఆఫ్ ఇండియా డిడి నిత్యానందం, గనులు భూగర్భ శాఖ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, జెడి శ్రీనివాస్ చౌదరి, అటవీ శాఖ ఆర్ఎస్ఓ రామచంద్రుడు లతో కలిసి సంయుక్తంగా వివాదాస్పద లీజు గనుల్లో పరిశీలించారు. ఐదు లీజుల్లోని హెచ్ సిద్దాపురం పరిధిలోని బిఐఓపి, ఓబుళాపురం పరిధిలోని ఓఎంసి 1 లీజు గనులు సరిహద్దులు, ఓబులాపురం పరిధిలోని ఓఎంసీ 2, ఏఎంసి, హెచ్ సిద్దాపురం పరిధిలోని వైఎం, మలపనగుడి పరిధిలోని ఓ ఎం సి కి చెందిన మైనింగ్ లీజులు సరిహద్దులను పరిశీలించారు. ఈ నేపథ్యంలో మైనింగ్ లీజుల్లో 1865 లో బళ్ళారి రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఉన్న ఈ మైనింగ్ ల్లో బ్రిటిష్ వారు సముద్ర మట్టం ఎత్తు, మైనింగ్ లీజుల సరిహద్దుల దిక్సూచి కోసం ఏర్పాటుచేసిన జి.టి స్టేషన్, నో మైన్ ల్యాండ్ ప్రాంతాన్ని సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ ఆయా శాఖల అధికారులతో కలిసి పరిశీలించి తన చరవాణి ద్వారా చిత్రాలను చిత్రీకరించారు. జి.టి స్టేషన్, నో మైన్ ల్యాండ్ రెండింటిని ఓబులాపురం మైనింగ్ యజమాని గాలి మాయంచేసి నిబంధనలకు విరుద్ధంగా బైండింగ్ లీజుల్లో చొరబడి అక్రమ మైనింగ్ తవ్వకాలు జరిపి సొమ్ము చేసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పరిశీలన వివాదాస్పద ఆరు మైనింగ్ లీజులు పరిశీలన అనంతరం సర్వే ఆఫ్ ఇండియా బృందం సభ్యుడైన సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ డైరెక్టర్ ఆర్.కూర్మానాథ్ విలేకరులతో మాట్లాడుతూ ఓబులాపురం, సిద్దాపురం, మలపనగుడి గ్రామాల పరిధిలోని

ద్విచక్ర వాహనాల దొంగలు అరెస్ట్

20 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

నిందితులను చూపుతున్న పోలీసులు

హిందూపురం నవంబర్ 11 ప్రభాతవార్త

హిందూపురం పరిసర ప్రాంతాలలో ద్విచక్ర వాహనాల చోరీల కు పాల్పడుతున్న నలుగురు యువకులను హిందూపురం ఒకటవ పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు మంగళవారం హిందూపురం ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో హిందూపురం డిఎస్పి మహేష్, సిఐలు రాజగోపాల్ నాయుడు, కరీం, జనార్ధన్ లు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో డిఎస్పి మహేష్ మాట్లాడుతూ హిందూపురం పట్టణానికి చెందిన మహమ్మద్ గౌస్, షేక్ ఇస్మాయిల్, షేక్ అజ్మతుల్లా, షేక్ అబ్దుల్ లతో పాటు మిగతా కొంతమంది బాలురు ద్విచక్ర వాహనాల చోరీనే పనిగా పెట్టుకుని తరచు చోరీలకు పాల్పడే వారిని పోలీసులు తెలిపారు. హిందూపురం ఒకటో పట్టణ పోలీసులు మంగళవారం తెల్లవారుజామున గుడ్డం అండర్ బ్రిడ్జ్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా నిందితులు అదే దారిలో వస్తూ పోలీసులను గమనించి వెనక్కి వెళ్ళిపోయారు దీంతో పోలీసులు వెంబడించి వారిని పట్టుకుని విచారించగా అసలు విషయం బయటపడింది.

పేద విద్యార్థుల్లో విజ్ఞానం పెంచేందుకే డైరీలు

-కోరేవాండ్లపల్లి పాఠశాల విద్యార్థులకు డైరీలు సమకూర్చిన ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్

డైరీలు అందుకున్న స్కూలు విద్యార్థులతో టిడిపి నాయకులు

గోరంట్ల, నవంబర్ 11 ప్రభాతవార్త

పిల్లల్లో మరింత విజ్ఞానాన్ని పెంచేందుకు విలువైన సమాచారంతో కూడిన డైరీలను మంత్రి సవితమ్మ సమకూర్చిందని టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి పేర్కొన్నారు. మండలంలోని కోరేవాండ్లపల్లి పంచాయతీ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మంత్రి సవితమ్మ తన తండ్రి పేరిట ఏర్పాటు చేసిన ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు ఉచితంగా డైరీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, స్థానిక సర్పంచు సువర్ణ అశ్వర్థరెడ్డి, హస్తకళల కార్పోరేషన్ స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, పాలసముద్రం సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాలచెరువు చంద్ర, మండల సీనియర్ టిడిపి నాయకులు నిమ్మల శ్రీధర్, మాజీ సర్పంచు నరేష్, తదితరుల చేతుల మీదుగా ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరేంద్రరాయల్, గుమ్మయ్యగారిపల్లి ప్రకాష్, బొబ్బిలి రాము, రోహిత్, ఎస్సి, ఎస్టి మానిటరింగ్ కమిటీ జిల్లా మెంబర్ దేవరకొండ ఉమాశంకర్, గంగిరెడ్డి, ప్రతాప్‌నాయుడు, ప్రధానోపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

విలేకరిపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

మడకశిర టౌన్ నవంబర్ 11 ప్రభాతవార్త

డిప్యూటీ తాసిల్దార్ నరేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న పాత్రికేయులు

విలేకరిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని మడకశిర పాత్రికేయులు డిమాండ్ చేశారు. చిలమత్తూరు మండలంలో విధులు నిర్వర్తిస్తున్న విలేఖరి శంకర పై దాడికి నిరసనగా మంగళవారం మడకశిర పట్టణంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు తాసిల్దార్ కార్యాలయంకు చేరుకొని డిప్యూటీ తాసిల్దార్‌కు నరేష్ కు వినతిపత్రం అందజేశారు. రిపోర్టర్‌పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ నాయకులు, ఏపీయూడబ్ల్యూజే యూని యన్ అధ్యక్షులు కాపు రామాంజనేయులు,హరి, శంకర్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, తిమ్మప్ప, హను మంతు, పవన్,ఇర్ఫాన్, నరసింహ మూర్తి, వేణు, నాగరాజు, కృష్ణారెడ్డి, మంజు నాథ్, గోవిందప్ప, త్రిలోక్, చంద్రశేఖర్ రెడ్డి, మంజునాథ్, హరి ప్రసాద్ పాల్గొన్నారు

పరీక్షలు నిర్వహించడానికి కేంద్రాల పరిశీలన

- పరిశీలించిన డివైఇఓ, ఎంఈఓ

డివైఇఓ, ఎంఈఓ పరిశీలిస్తున్న దృశ్యం

అగళి, నవంబర్ 11 ప్రభాతవార్త

మార్చి నెలలో 26 నుంచి జరిగే 10వ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాలను డివైఇఓ జాన్‌రెడ్డప్ప, పరీక్ష సహాయకులు, మాలాది ఎంఈఓ కృష్ణమూర్తి రాజు తదితరులు పరీక్ష కేంద్రాల నిర్వహన కేంద్రాలను పరిశీలించారు. అక్కడ ఏర్పాట్లు ఉన్నాయా, పరీక్షలు నిర్వహించ వచ్చా లేదా అన్న విషయాన్ని పరీక్షించారు. అగళి ఉన్నత, ఆదర్శ పాఠశాల కెజిబివి తదితర కేంద్రాలను పరిశీలించారు. పరీక్షకేంద్రాల నిర్వహణ ఏర్పాట్లను నిశితంగా గమనించారు.

కృష్ణ దేవరాయల విగ్రహానికి స్థలం కేటాయించాలి

బలిజ సంఘం నేతలు తహశీల్దారుకు వినతి

వినతిపత్రం అందజేస్తున్న బలిజ సంఘం నాయకులు

అగళి, నవంబర్ 11 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అగళిలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని మండలంలోని బలిజ సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు సుబ్బారావు మాట్లాడుతూ.. విగ్రహం ఏర్పాటుకు అనువైన స్థలాన్ని కేటాయిస్తామని హామీ ఇవ్వడంతో బలిజ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. వినతిపత్రం ఇవ్వడానికి జడ్పిటిసి ఉమేష్‌తోపాటు బలిజ సంఘం నాయకులు నారాయణప్ప, గోవిందప్ప, మారుతి, గోవిందరాజు, నాగరాజు, గోవిందప్ప, పవన్, హరీష్, రంగనాథ్, పాపన్న తదితరులు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశంలో ప్రజా సమస్యలపై చర్చ

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

అమరాపురం నవంబర్ 11 ప్రభాతవార్త

అమరాపురం మండల సర్వసభ్య సమావేశం మంగళవారం ఎంపీపీ వీరన్న అధ్యక్షతన, ఎంపీడీవో రామారావు పర్యవేక్షణలో జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సమస్యలపై సర్వసభ్య సమావేశంలో అధికారులు ప్రజా ప్రతినిధుల సమక్షంలో తమ శాఖల ప్రగతిని వివరించారు. ఈ కార్యక్రమం నందు మండల తహసిల్దార్ లక్ష్మీ నరసింహ, అమరాపురం జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, వైస్ ఎంపీపీకృష్ణమూర్తి, అమరాపురం సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, రాష్ట్ర ఏపీఎంఐపి డైరెక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. వ్యవసాయ అధికారి మంజునాథ్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వ్యవసాయ శాఖ తరపున అందించిన విత్తనాలు మరియు పీఎం కిసాన్ మరియు అన్నదాత సుఖీభవ కింద రైతులకు చేకూరిన లబ్ది వివరాలను తెలియజేశారు. అదేవిధంగా రైతులకు పొందించిన వ్యవసాయ యాంత్రీకరుణ పనిముట్లు మరియు కిసాన్ డ్రోన్ తదితర వివరాలను తెలియ జేయడంతో పాటు ఈ కేవైసీ చేసుకోవాలని సూచించారు. విద్యుత్ శాఖ ఏఈ సిద్దేశ్వర మాట్లాడుతూ ప్రజలకు సౌకర్యార్థం 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు అదేవిధంగా వ్యవసాయ బోర్ బావులకు 8గంటల విద్యుత్ సరఫరా చేసినట్లు తెలిపారు. ఎ ఎంపీపీ మాట్లాడుతూ కొన్ని గ్రామాల్లో ట్రీ కటింగ్స్ మరియు కాలనీలపై విద్యుత్తు లైన్లవెళ్లినట్లు దీన్ని తొలగించడానికి కృషి చేయాలని కోరారు. ఉపాధి హామీ పథకంపై ఏపీఓ శివన్న వివరించారు. సభ్యులుకెంచప్ప మాట్లాడుతూ ఉపాధి హామీ ద్వారా రైతుల పొలాలకు వెళ్లే దారులను ఏర్పాటు చేయడంతో పాటు గట్లపై భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. వెలుగు శాఖపై ఏపీ ముత్యాలప్ప మాట్లాడుతూ మహిళలకు పరిశ్రమల స్థాపన కోసం రుణాలు అందజేస్తామని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్య శాఖ పై వైద్యాధి కారి అంబరీష్ ప్రజలకు కొందిస్తున్న సేవలు గురించి మాట్లాడారు. అయితే ఎంపీపీ మరియు సభ్యులు మాట్లాడుతూ ప్రజలకు సరైన ఆరోగ్య సేవను అందిం చడంలో అధికారులు విఫలమవుతున్నారని దీన్ని తక్షణం మార్పు చేసుకోవాలని సూచించారు. పలు ప్రజా సమస్యల పట్ల చర్చ జరగడంతో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాల పై కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు విద్యుత్ అధికారి సిద్దేశ్వర,ఇరిగేషన్ ఏఈ భార్గవ్, అంబరీష్, వెటర్నరీ సిద్దేశ్వర, ఎంపీటీసీలు నారాయణ గౌడ, హనుమంతరాయ,నాగభూషణ్, ఓంకార్ స్వామి, కెంచప్ప, లింగరాజు, కోఆప్షన్ మెంబర్ రసూల్ బాషా, సర్పం చులు గోవిందప్ప, జితేంద్ర,, గ్రామ కార్యదర్శులు ఈరన్న, నరేష్ బాబు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమం పోస్టర్ల విడుదల

పోస్టర్లు విడుదల చేస్తున్న వేణురెడ్డి

హిందూపురం టౌన్ నవంబర్ 11, ప్రభాతవార్త

మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ప్రజా ఉద్యమం పోస్టర్లను మంగళవారం వైఎస్ఆర్సిపి హిందూపురం నియోజకవర్గం ముఖ్య నేత వేణు రెడ్డి తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేణు రెడ్డి మాట్లాడుతూ నేడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన బైక్ ర్యాలీని వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు. ఈ ర్యాలీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ఇందిరా గాంధీ కూడలి, రైల్వే రోడ్డు, ఎన్టీఆర్ సర్కిల్, మీదుగా తహసిల్దార్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హాకీ, హ్యాండ్ బాల్ పోటీలకు కుంటివడ్డి విద్యార్థులు ఎంపిక

హాకీ, హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

రామగిరి, నవంబర్ 11 ప్రభాతవార్త

సోమవారం రోజు అనంతపురంలోని ఆర్డిటి క్రీడా మైదానంలో స్కూల్ గేమ్స్ పోటీలలో కుంటిమడ్డి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో అండర్-17 విభాగంలో హాకీ గేమ్‌లో జిల్లా ఎంపిక పోటీలలో సాత్విక్ పదవ తరగతి విద్యార్థి అద్భుతమైన ప్రతిభ ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అదేవిధంగా అండర్-17 హ్యాండ్‌బాల్ పోటీలలో పవన్ కుమార్ మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగినది. ఈ రాష్ట్రస్థాయి పోటీలు తెనాలిలోనూ హాకీ పోటీలు ఈనెల 23వ తేదీ నుంచి పులివెందులలో జరుగుతాయి. ఎంపిక అయినటువంటి విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయుడు చిట్రా ఓబులేసు నీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనంతపద్మనాభులు స్కూల్ కమిటీ చైర్మన్ జగన్నాథ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు.

జిఎం సురేష్‌ను సన్మానించిన నటుడు, దర్శకుడు

చైర్మన్‌ను సన్మానిస్తున్న నటుడు, దర్శకుడు

గోరంట్ల, నవంబర్ 11 ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన సినీ నిర్మాత, పారిశ్రామికవేత్త జిఎం సురేష్‌ను చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని జిఎం సురేష్ నివాసంలో మంగళవారం సినీ నటుడు షేక్‌షా, దర్శకుడు ప్రణీత్‌సాయి గణేష్ తదితరులు జిఎం సురేష్‌ను పూలమాలలు, శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

జవాన్ మోహన్‌రెడ్డికి తీవ్ర గాయాలు

మోహన్ రెడ్డి

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని నీళ్ల భావి నాగిరెడ్డి పెద్ద కుమారుడు మోహన్ రెడ్డి చత్తీస్గడ్‌లో సిఆర్పిఎఫ్ కోబ్రా కమాండోగా విధులు నిర్వర్తిస్తూ ఉండేవాడు. విధి నిర్వహణలో బీజాపూర్ అడవుల్లో గస్తీ నిర్వహిస్తుండగా ఓ ప్రాంతంలో నక్సల్స్ అమర్చిన బాంబు పేలడంతో ఈ ప్రమాదంలో స్వల్ప గాయాలతో జవాన్ మోహన్ రెడ్డి ప్రాణాపాయం నుండి బయటపడ్డాడు. ఈ విషయాన్ని మోహన్ రెడ్డి మంగళవారం స్వయంగా సంఘటన సమాచారాన్ని కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా తెలియజేశాడు. మోహన్ రెడ్డి ఢిల్లీ ఎయిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు.

సచివాలయ ఉద్యోగుల ధర్నా

మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సచివాలయ ఉద్యోగులు

ధర్మవరంటౌన్, నవంబరు 11 ప్రభాతవార్త

ధర్మవరం మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న సచివాలయ ఉద్యోగులకు రావాల్సిన ఇంక్రిమెంట్లు, అరియర్, మెడికల్ బిల్లుల పెండింగ్ బిల్లులపై ఉద్యోగులు మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. సచివాలయ ఉద్యోగులకు రావాల్సిన ఐదు నెలల ఇంక్రిమెంట్లతోపాటు అరియర్, మెడికల్ బిల్లుల మంజూరు విషయంలో మున్సిపాలిటీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్నారంటూ మంగళవారం సచివాలయ ఉద్యోగులు కార్యాల్నయ ఎదుట బైఠాయించి ధర్నా చేపట్టారు. ఇంక్రిమెంట్లు, జీతాలు అమలు కాకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా ఉద్యోగులు సమర్పించిన మెడికల్ రీఎంబర్స్మెంట్ బిల్లులు కూడా సంబంధిత శాఖల్లో అనవసరంగా పెండింగ్లో ఉంచారన్నారు. ఫలితంగా వైద్యఖర్చులను భరించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వీటిపై మున్సిపల్ కమిషనర్, పరిపాలన అధికారులకు ఎన్ని సార్లు తెలియజేసిన పట్టించుకోలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో ఇతర మున్సిపాలిటీలో ఇంక్రిమెంట్ బిల్లులు మంజూరయ్యాయని ఒక్క ధర్మవరంలోనే కాలేదన్నారు. అధికారులు వచ్చి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వగానే సచివాలయ ఉద్యోగులు ధర్నా విరమించారు.

చదరంగం పోటీల్లో ధర్మవరం విద్యార్థుల ప్రతిభ

చెస్ పోటీల్లో ప్రతిభ కనబరచిన ధర్మవరం విద్యార్థులు

ధర్మవరంటౌన్, నవంబరు 11 ప్రభాతవార్త

మన్యంజిల్లా పార్వతీపురంలో ఈనెల 7వతేదీనుండి 9వతేదీ వరకు జరిగిన 69వ అంతర్ జిల్లాల స్కూల్స్ చదరంగం పోటీలలో ధర్మవరం విద్యార్థులు ప్రతిభ కనబరచినట్టు బీఎస్ చెస్ అకాడమి చీఫ్ కోచ్ ఆదిరత్నకుమార్ తెలిపారు. ధర్మవరంకు చెందిన చెస్ అకాడమి విద్యార్థులు అంతర్ జిల్లాల అండర్14విభాగంలో ఎంపిసహ్నద్, అండర్19 విభాగం లో శ్రీదర్, అండర్ 14 పూజారిచందన బంగారు పతకాలు సాధించారన్నారు.టాప్ 10 స్థానాలలో ముగ్గురు బీఎస్ కే అకాడమి క్రీడాకారులు సత్తాచాటినట్టు అకాడమీ చీఫ్ కోచ్ ఆదిరత్నకుమార్, కిశోర్ కుమార్ లు పేర్కొన్నారు.

ఈదుల బాలాపురంపొలం తెలుస్తోంది

రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారి

సోమందేపల్లి నవంబర్ 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఈదులబలాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది..కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయభారతి మాట్లాడుతూ రబీలో సాగు చేసే పంటలు వరి ,మొక్కజొన్న, వేరుసెనగ పంటలలో విత్తన శుద్ధి ,విత్తన మోతాదు, యాజమాన్య పద్ధతుల గురించి తెలియజేయడం జరిగింది. కందిలో మరుకా మచ్చల పురుగు నివారణకు క్లోరో పైరిపాస్ 2 ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయవలసిందిగా తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ.విజయ భారతి, ఏ ఈ ఓ అలేఖ్య ,రైతులు నరసింహమూర్తి ,అంజి, వి ఏ ఏ నరసింహమూర్తి పాల్గొనడం జరిగింది..

గంగమ్మ గుడిలో హుండీ చోరీ

లేపాక్షి, నవంబర్ 11 ప్రభాతవార్త

హుండీ పగలగొట్టిన దృశ్యం

మండల పరిధిలోని కొండూరు గ్రామంలో సోమవారం రాత్రి గంగమ్మ గుడిలో హుండీ చోరీకి గురైంది. గుర్తు తెలియని వ్యక్తులు గంగమ్మ గుడి తాళాలను పగలగొట్టి హుండీలోని నగదును దోచుకెళ్ళారు. గ్రామం మధ్యలో ఉన్న గంగమ్మ గుడి హుండీ చోరీకి గురి కావడంతో ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. అదేవిధంగా గతంలో కూడా సప్పలమ్మ దేవాలయంలో హుండీ చోరీకి గురైన సంఘటన విధితమే. ఈ చోరీ విషయంపై పోలీసులు ప్రత్యేక దృష్టి దారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ మేరకు లేపాక్షి పోలీస్‌స్టేషన్‌లో గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.

అన్ని దానాల్లోకెల్లా అన్నదానమే మిన్న

గర్భవతులకు అన్నం వడ్డిస్తున్న ఫయాజ్

సోమందేపల్లి నవంబర్ 11 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో మంగళవారం అన్నదానం జరిగింది, గ్రామానికి చెందిన బైక్ మెకానిక్లు ఫయాజ్ వారి తమ్ముళ్లు గర్భవతులకు అన్నదానం చేసారు, వివిధ గ్రామాల నుండి వైద్య పరీక్షలకు వచ్చే గర్భినీలకు అన్నదానం చేయడం మాకు ఆనందం గా ఉండనారు అన్ని దానాల్లోకెల్లా అన్నదానము నిన్న అని ఫయాజ్ కుటుంబం తెలియజేశారు, ఈ కార్యక్రమం లో వైద్యులు ఓంకార్, సూపర్ వైజర్ రవీంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

పేకాట రాయళ్లు అరెస్ట్..!

ధర్మవరం రూరల్ నవంబర్ 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని బుడ్డారెడ్డిపల్లి గ్రామంలో పేకాట స్థావరంపై ధర్మవరం రూరల్ ఎస్ ఐ శ్రీనివాసులు తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఈ దాడిలో ఐదుగురిని అరెస్ట్ చేసి 10150/- రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ ఐ శ్రీనివాసులు తెలిపారు. పేకాట మట్కా గుట్కా జూదం ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలకు ఎవరైనా పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామ పరిధిలో ఇలాంటి కార్యక్రమాలు జరుగుతున్న సమాచారాన్ని పోలీసులకు అందించాలని అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచబడనని తెలిపారు.

ఆదర్శప్రాయుడు మోలానా ఆజాద్

డి ఆర్ ఓ సూర్యనారాయణ రెడ్డి

సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీసత్యసాయి జిల్లా (వైద్యము)నవంబర్ 11 ప్రభాతవార్త

భారత దేశానికి మోలానా అబుల్ కలాం ఆజాద్ అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని, ఆయన యువతకు ఆదర్శప్రాయుడని డి ఆర్ ఓ సూర్యనారాయణ రెడ్డి తెలిపారు.మంగళవారం కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదేశాల మేరకు మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ పీజీఆర్ఎస్ హాల్లో మైనారిటీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంలో మోలానా ఆజాద్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు.ఈ సందర్భంగా డి ఆర్ ఓ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, భారత జాతీయోద్యమంలో మోలానా ఆజాద్ కీలక పాత్ర వహించారని, ఆయన మహాత్మా గాంధీ ప్రేరణతో అహింసా మార్గాన్ని అవలంబించి ఖిలాఫత్ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. విద్యావ్యవస్థ అభివృద్ధికి ఆజాద్ చేసిన కృషి విశేషమని అన్నారు.జిల్లా మైనారిటీ కార్పొరేషన్ ఈడీ జగన్మోహన్ రావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.విద్యాశాఖ అధికారి కృష్ణప్ప మాట్లాడుతూ, స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా మోలానా ఆజాద్ యుజిసి, ఐఐటీ, ఐఐఎంల స్థాపనలో కీలక పాత్ర పోషించారని, 1992లో ఆయనకు భారతరత్న పురస్కారం లభించిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు అధికారి గౌస్ మొహిద్దిన్, కదిరి మున్సిపల్ చైర్మన్ దిల్వాదున్నీషా, మైనారిటీ నాయకులు మొహమ్మద్ రఫీ, మాణిక్యం బాబా తదితరులు పాల్గొన్నారు.అనంతరం ఉర్దూ ఉపాధ్యాయులు, విద్యార్థులు, మైనారిటీ సేవా సంస్థల ప్రతినిధులను సన్మానించారు. సన్మానితులు: ఎంఈఓ ఖాదర్ వలీ, ఏఎమ్ఓ అబ్దుల్ మాలిక్, పెనుగొండ అహ్మద్, రుబీనా, సైఫుల్లా తదితరులు పాల్గొన్నారు.

పన్నులు వంద శాతం పూర్తి చేయాలి

- పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో డి ఎల్ డి ఓ నాగ శివ లీల.

అనంతపురం రూరల్ నవంబర్ 11 ప్రభాతవార్త

పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహిస్తున్న డిఎల్ డి ఓ నాగ శివ లీల

అనంత రూరల్ మండలం పంచాయతీలో పెండింగ్ లో ఉన్న వివిధ పన్నులు 100 పూర్తిచేయాలనికార్యదర్శులకు డి ఎల్ డి ఓ నాగ శివ లీల, ఎంపీడీఓ దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు తెలియజేశారు. మంగళవారం ఎంపీడీఓ ఛాంబర్ లో వారు పంచాయతీ కార్యదర్శులతో గ్రామ పంచాయతీలలో పెండింగ్లో ఉన్న వివిధ పన్నుల పై వారితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో పెండింగ్ ఉన్న వివిధ పన్నులు వసూల్ లో నిర్లక్ష్యం వహించకుండా వంద శాతం వసూళ్లను పూర్తి చేయాలని తెలియజేశారు. అదేవిధంగా ఇంటింటికి వెళ్లి తడి పొడి చెత్త సేకరణలో ఇటువంటి పొరపాట్లు జరగకుండా ప్రతిరోజు ఉదయం ఏడు గంటలకి పంచాయతీ కార్మికులతో కలిసి వెళ్లి గ్రామంలోని ప్రజల నుంచి తడి పొడి చెత్త సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

దేవుడు సేవకుల పక్షమున కార్యము చేయును

- జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు

అనంతపురం రూరల్, నవంబర్ 11 ప్రభాతవార్త

పాస్టర్ కు కంటి వైద్యానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

దేవుడు సేవకుల పక్షమున కార్యము చేస్తాడని జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగ రాజు తెలిపారు. జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 65 వ సర్వసభ్య సమావేశము మంగళవారము అనంత రూరల్ మండలం రుద్రంపేట లోని కల్వరి గ్రేస్ చర్చ్ లోఅధ్యక్షులు పాస్టర్. రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు జాయింట్ సెక్రెటరీ పాస్టర్.వి.మనష్షే,అధ్యక్షతన,ప్రారంభ ప్రార్థన జరిగించగా దైవ సేవకులు పాటలు పాడి దేవునినామాన్నిఘనపరిచారు. పాస్టర్. విజయ్ సింహఆరాధన జరిగించారు.ముఖ్య ప్రసంగీకులు పాస్టర్. డానియల్ హోసన్నా మందిరము, అనంతపురం ఏరియా ప్రవక్త గురించి తెలియజేశారు. అధ్యక్షులుగా పాస్టర్. రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. పీ మార్క్, సెక్రటరీ పాస్టర్. జి ఆర్ ఆనంద్, జాయింట్ సెక్రెటరీ పాస్టర్. వి. మనష్షే, ట్రెజరర్ పాస్టర్. కె. జీవన్ బాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాస్టర్. జహంగీర్ జాషువా, పాస్టర్. విజయ్ సింహ, పాస్టర్. చార్లెస్ నాయక్, పాల్గొన్నారు. గౌరవ అధ్యక్షులు డాక్టర్. రెవ. బందెల రాజు, ఏ వో బైబిల్ మిషన్, గౌరవ సలహాదారులు పాస్టర్. శాంసన్ నాయక్, పాస్టర్. గిద్యోను, పాస్టర్. చల్లా కిషోర్ చౌదరి,రెవ. జీవ ప్రకాష్, సరళాచంద్రశేఖర్,శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రార్థన కోఆర్డినేటర్ పాస్టర్. శాంత వర్ధన్ పాల్గొన్నారు. పాస్టర్ శామ్యూల్ పోలే

ఘనంగా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 11 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవాన్ని కళాశాల ఎన్ఎస్ఎస్ యూని ట్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. అబుల్ కలాం ఆజాద్ గొప్ప రచయిత, బహు భాషా కోవిదుడు, విద్యా వేత్త, స్వతంత్ర సమరయోధుడు అని కొనియాడారు. 1905వ సంవత్సరంలో బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా జరిగినటువంటి ఉద్యమంలో కలాం మొట్ట మొదటిసారిగా సా్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సహదేవుడు, అకాడమిక్ కోఆర్డినేటర్ విష్ణు ప్రకాష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు నాగభూషణ, శ్రీనివాసులు, సూగప్ప, నాగార్జున అధ్యాపకులు వెంకట స్వామి, శేఖర్, మాధవి అలాగే ఎన్ఎస్ ఎస్ వాలంటీర్లు ఢిల్లీ ఫణిరాజ్, చిదానంద, సామిరా, మైత్రి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కళాశాలలకు ప్రయోగశాలల పరికరాలు

ప్రయోగ శాల పరికరాలతో ప్రయోగాలు నిర్వహిస్తున్న విద్యార్థినీలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 11 ప్రభాతవార్త

ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఎంతో ఉపయుక్తమైన ప్రయోగ శాల పరికరా లను జిల్లాలోని 9 బైపీసీ, 5 యం.పి.సి గ్రూపు కలిగిన కేజీబీవీలకు బాటనీకు సం బందించి 74 రకాలు, జువా లజీకు సంబంధించి 96 రకాలు, ఫిజిక్స్‌కు సంబంధించి 67 రకాలు, కెమిస్ట్రీ ల్యాబ్‌కు సంబంధించి 117 రకాల ప్రయోగశాల సామాగ్రిను ఎస్‌పిడి సమగ్ర శిక్ష, విజయవాడ వారు సప్లై చేయడం జరిగినదని సమగ్ర శిక్షఏ పీసి పి.శైలజ వారు తెలియజేశారు.

ఘనంగా శ్రీ కార్యసిద్ధి ఆంజనేయస్వామి గ్రామోత్సవం

.శ్రీ కార్యసిద్ధి ఆంజనేయస్వామి గ్రామోత్సవం దృశ్యం.

పామిడి, నవంబర్ 11 ప్రభాతవవార్త

పట్టణంలోని శ్రీ అనఘా ఆత్రేయ దత్త పాదుకాక్షేత్రం నందు మంగళవారం శ్రీ కార్య సిద్ధి ఆంజనేయస్వామి గ్రామోత్స వాన్ని భక్తాదులు, మాలదారులు ఘనంగా నిర్వహించారు. శ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీ జీ, శ్రీ దత్తవిజయ నానందతీర్థ స్వామీజీ ఆశీస్సులతో శ్రీ కార్యసిద్ధి ఆంజ నేయస్వామి గ్రామో త్సవా న్ని నిర్వహించిన భక్తాదులు నరశీ మహాగణాధిపతి, శ్రీ అనఘా దత్తస్వామి అర్చన, గుపుపాదుకా పూజ గావించి శ్రీ కార్యసిద్ధి ఆంజనేయస్వామి వారి విశేష సంచామృతాభిషేకాన్ని చేపట్టి మహా మంగళహారతి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. సాయంత్రం శ్రీ ఆంజనేయస్వామి మాలాధారణ భక్తాదులు శ్రీ కార్యసిద్ధి ఆంజనేయస్వామి గ్రామోత్సవాన్ని చేపట్టగా ప్రజలు స్వామి వారిని దర్శించు కుని పూజలు చేపడుతూ స్వామి వారి కృపకు పాత్రులతూ తీర్థప్రసాదాలను స్వీకరించారు. శ్రీ ఆంజనేయస్వామి మాదధారణ భక్తాదులు స్వామి వారిని స్తుతిస్తూ ఆలపించిన బృందం నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయ సాధనకు కృషి చేయాలి - హీరాపురం ఫయాజ్‌బాష

మౌలానా అబుల్ కలాం చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఫయాజ్‌బాష

తాడిపత్రిటౌన్, నవంబర్ 11 ప్రభాతవార్త

స్వాతంత్ర సమరయోధుడు, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వైసిపి సీనియర్ నాయకులు హీరాపురం ఫయాజ్‌బాష పేర్కొన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని స్థానిక కార్యాల యంలో మంగళవారం ఆయన చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఫయాజ్‌బాష మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1888 నవంబర్ 11న జన్మించారన్నారు. భారతదేశం స్వాతంత్ర్యం కోసం పోరాడారన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారత దేశం తొలి విద్యాశాఖ మంత్రిగా ఎన్నికైన తరువాత విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చి అనేక కళాశాలలు స్థాపించి ఎంతో మంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడంలో విశేష కృషి చేశారన్నారు. విద్యా రంగంలో అనేక సంస్కర ణలు తీసుకొచ్చిన ఘనత మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కే దక్కుతుందన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఫయాజ్ బాష పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డు మాజీ అధ్యక్షులు షాషావలి, వైకాపా నాయకులు రియాజ్, షబ్బీర్, కుమార్, చవ్వా రాజశేఖ ర్‌రెడ్డి, షఫీ, షేక్షా, గౌస్, నూర్, తదితరులు పాల్గొన్నారు.

పొలం పిలుస్తుంది కార్యక్రమం

గాండ్లపెంట నవంబర్ 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని మల మీద పల్లి పంచాయతీలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏడిఏ సనావుల మాట్లాడుతూ వరి పంటలు తెల్ల దోమ తెల్ల దోమ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సూచించారు అదేవిధంగా ఏవో షాదాబ్ మాట్లాడుతూ జిప్సం 195 రూపాయలతో అందుబాటులో ఉన్నదని కావలసిన రైతులు సంప్రదించవలసిందిగా కోరారు అదేవిధంగా ఎకరాకు నాలుగు బస్తాలు జిప్సం వేరుశనగ రైతులు వేసుకోవాలని సూచించారు అదేవిధంగా ర బి వేరుశనగ కాయలు ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే పంపిణీ చేస్తామని పేర్కొన్నారు అదేవిధంగా ప్రత్యామ్నాయంగా ఉలవలు 80 శాతం శాతం సబ్సిడీతో రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు

ప్రజా ఉద్యమానికి రా.. కదలిరా...

ఖాదర్ వలీ ఖాన్

నార్పల నవంబర్ 11, ప్రభాతవార్త

మన ప్రియతమ నాయకులు గౌరవనీయులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం తీసుకున్న ప్రైవేట్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నార్పలమండలంలో పెద్ద ఎత్తున కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమాలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయవంతం చేశారు. నేడు జరగబోయే ప్రజా ఉద్యమం కు ప్రజలు కదిలి రావాలని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ ఖాదర్ వలీ ఖాన్ మంగళవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ...గౌరవనీయులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడానికి నిరసిస్తూ శింగనమల నియోజకవర్గ సమన్వ యకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ మరియు వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి నాయకత్వంలో ఈనెల 12వ తేదీ బుధ వారం ఉదయం 10 గంటలకు శింగనమల మండల కేంద్రంలో "ప్ర జా ఉద్య మం" ర్యాలీ ఉంటుందన్నారు. సింగనమల మండల కేంద్రంలోని దర్గా సెంటర్ నుంచి ర్యాలీ ప్రారంభమై ఎమ్మార్వో ఆఫీస్ వరకు కొనసాగు తుందన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శులు, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు కార్యదర్శులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీ, సర్పంచులు, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ మండల కమిటీ సభ్యులు, పార్టీ మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు.

ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

మౌలానా అబుల్ కలాం విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే జె.సి

పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

తాడిపత్రిటౌన్, నవంబర్ 11 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలో మంగళవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పట్టణంలోని పాత ఈద్గా వద్ద వున్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జె.సి మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర్య సమరయోధుడని, భారతదేశ తొలి విద్యాశాఖామంత్రిగా పనిచేసి భారతదేశంలో ఎన్నో విద్యా సంస్కరణలు ప్రవేశపెట్టారని కొనియాడారు. అనంతరం విద్యార్థులకు ఎమ్మెల్యే నోటుపుస్తకాలు పంపిణీ చేశారు.

శనగపంటను పరిశీలించిన వ్యవసాయాధికారులు

పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

తాడిపత్రిటౌన్, నవంబర్ 11 ప్రభాతవార్త

మండలంలోని తేరన్నపల్లి గ్రామంలో రైతులు సాగుచేసిన శనగపంటను వ్యవసాయాధికారులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ శనగపంటలో వర్షపు నీరు నిలిచిన చోట మొక్కలు వడలిపోవడం జరుగుతోందని, ఎండు తెగులు నివారణకు కార్బండిజెమ్ 50 శాతం డబ్ల్యూపి 1 గ్రాము, లేదా సాఫ్ 1 గ్రాము లీటరు నీటికి కలిపి మొక్క మొదలు తడపాలన్నారు. పచ్చ రబ్బరు పురుగు నివార ణకు ముందస్తు చర్యగా వంట వేసిన 15 రోజులకు ఒక లీటరు వేపగింజల కషాయం 5 శాతం, లేదా వేపనూనెను ఒక ఎకరాకు పిచికారి చేయాలన్నారు. పురుగు ఉధృతి ఎక్కువైతే ఎకరాకు ఇండాక్సాకార్స్ 14.5 ఎస్.సి 200 మి.లీ. లేదా క్లోరాంట్రానిప్రోల్ 18.5 శాతం ఎస్.సి 40 మి.లీ లేదా పూలెండమైడ్ 480 ఎస్.సి 40 మి.మీ. పిచికారి చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ రవి, తాడిపత్రి వ్యవసాయాధికారి ఆంజనే యులు, శాస్త్రవేత్తలు డాక్టర్ ఆర్.నరసింహులు, డాక్టర్ కె.లక్ష్మణ్, మం. జాహ్నవి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమంపై అవగాహన

పోషకాహారాన్ని అందచేస్తున్న బిజెపి నాయకులు

తాడిపత్రిటౌన్, నవంబర్ 11 ప్రభాతవార్త

ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమంపై మంగళవారం బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మైదుకూరు ఆంజనేయులు ప్రజలకు అవగాహన కల్పించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆదేశాల మేరకు, బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ సూచనల మేరకు ప్రతి ఇంటా స్వదేశీ ఇంటింటా స్వదేశ్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి స్టిక్కర్లు అంటించడం జరిగింది. అలాగే అంబేద్కర్‌నగర్‌లోని 208 పోలింగ్ బూత్ లోని అంగన్‌వాడి కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాలను లబ్ధిదారులకు అందచేశారు. ఏ విధంగా స్వదేశీ వస్తువులను వినియోగించాలో తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి తాడిపత్రి పట్టణ అధ్యక్షులు చెన్నా రంగనాయకులు, పట్టణ ప్రధాన కార్యదర్శి జూటూరు ఓబిరెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ సంజీవరెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు డి.వంశీ, ఆనంద్‌రెడ్డి, దళిత మోర్చ అధ్యక్షుడు జి.రంగ, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు హెచ్.అమరావతి, పార్టీ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు

రైతులకు సూచనలు ఇస్తున్న అధికారులు

పుట్లూరు, నవంబర్ 11 ప్రభాతవార్త

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు సాధ్యమని వ్యవసాయాధికారులు పేర్కొన్నారు. మండలంలోని కడవకల్లు, చెర్లోపల్లి గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్ర మాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారిని కాత్యాయిని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి ఏడిఏ రవి, ఏఆర్ఎస్ రేకులకుంట శాస్త్రవేత్త డాక్టర్ ఆర్.నరసింహులు, డాక్టర్ కె.లక్ష్మణ్, డాక్టర్ జాహ్నవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రబీలో సాగు చేసిన పప్పుశనగ పంటలో తేమశాతం ఎక్కువగా వుందని కావున కొంచెం తేమ ఆరిన తరువాత విత్తన శుద్ధి చెయ్యని రైతులు సాఫ్‌ని రెండు గ్రాములు లీటర్ నీటికి కలిపి భూమి తడిచేలాగా స్ప్రేయింగ్ చేయాలని సూచించారు. అదేవిధంగా పప్పుశనగలో వచ్చే శనగపచ్చ పురుగు నివారణకు తప్పనిసరిగా ఎమామెక్టిన్ బెంజోయేట్ 100 గ్రాములు లేదా క్లోరాంట్రనిలిప్రోల్ 60 మీ.లి. ఏదో ఒకటి పిచికారి చేసుకోవాలని సూచించారు. మొక్కజొన్నలోని కత్తెర పురుగు నివారణ గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏఇఒ చిన్న నాగిరెడ్డి, ఎంపిఇఒ నాగలింగేశ్వర్, సుధా, రైతులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమం

రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్య

యల్లనూరు, నవంబర్ 11 ప్రభాతవార్త

మండలంలోని తిరుమలాపురం, పాతపల్లి గ్రామాల్లో మంగళవారం మండల వ్యవసాయాధికారి కిరణ్‌కుమా ర్‌రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా రైతులకు వ్యవసాయశాఖ తరపున అమలవుతున్న పథకా ల గురించి ఏఒ వివరించారు. అదేవిధంగా వరి, పప్పుశనగ పంటలను పరిశీలిం చారు. అనంతరం జంగంపల్లి, వెన్నపూసపల్లి గ్రామాల్లో పప్పుశనగ పంపిణీని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

35వ సబ్ జూనియర్స్ కబడ్డీ పోటీలలో రాష్ట్రస్థాయిలో 3వ స్థానానికి ఎన్నిక

ఎంపికైన వారిని అభినందిస్తున్న దృశ్యం

నంబులపూలకుంట, నవంబర్ 11 ప్రభాతవార్త

35వ సబ్ జూనియర్స్ కబ డ్డీ పోటీలలో రాష్ట్రస్థాయిలో జాతీయ స్థాయిలో ప్రాబబు ల్స్ 3వ స్థానానికి వి.శిరీష, వి.రాధికలు ఎన్నికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఎ.వెం కటేష్ తెలియజేశారు. ఈ సం దర్భంగా ఉపాధ్యాయులు మాధ వాచారి, ఆనంద్, మహేశ్వరరెడ్డి, నజీరుద్దీన్, రాగా ప్రతాప్, పిడి శిరీష, శీనునాయక్, సీతారత్నం, శశికళలు అభినందించారు.

శ్రీఆంజనేయస్వామికి ఆకుపూజలు

ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించిన దృశ్యం

యల్లనూరు, నవంబర్ 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కోటవీధిలో వెలసిన శ్రీఆంజనేయస్వామి ఆలయంలో మంగ ళవారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. కార్తీకమాసం పురస్కరించుకుని ఉదయం అర్చకులు స్వామివారికి అభిషేకాలు, అర్చ నలు, తదితర పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు భక్తులు స్వామివారికి ఆకుపూజలు చేయించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

విజన్‌లో ఘనంగా "జాతీయ విద్యా దినోత్సవం"

మౌలానా చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

యాడికి, నవంబర్ 11 ప్రభాతవార్త

స్థానిక విజన్ హైస్కూల్‌లో మంగళవారం భారత తొలి విద్యా శాఖా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన జీవిత చరిత్రను ఉద్దేశించి ప్రసంగిస్తూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1888 నవంబర్ 11న జన్మించి స్వీయ విద్యాభ్యాసం చేశారని, అనంతరం "ఆల్ హిలాల్" పత్రికను స్థాపించి ఎంతో మందిని స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొనేలా ప్రేరణ కల్పించే కథనాలు రాశారని, ఆయన రచనలకు భయపడిన బ్రిటిష్ ప్రభుత్వం ఆ పత్రికను కలకత్తా నుండి బహిష్కరించారని, అలాగే ఆయన హిందూ ముస్లింల ఐక్యత కోసం పాటుపడ్డారన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆయన మొదటి విద్యా శాఖా మంత్రిగా ఎన్నికైన తరువాత భారత విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చి అనేక కళాశాలలు, విశ్వ విద్యాలయాలు స్థాపించి ఎంతో మంది పేద విద్యార్థులకు ఉచిత ఉన్నత విద్యను అందించడంలో విశేష కృషి చేశారని కొనియాడారు. ఈ రోజు భారతీయులు ప్రతి దేశంలో మంచి ఉన్నత స్థానంలో ఉన్నారంటే విద్యారంగంలో ఆయన చేసిన గొప్ప సేవలే కారణమని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విజన్ విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

అగాపే ఆశ్రమంలో అన్నదానం

యాడికి, నవంబర్ 11 ప్రభాతవార్త

యాడికి మండల కేంద్రం కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నంద్యాల జిల్లా అబ్దుల్లాపురం గ్రామానికి చెందిన వీరాపురం కళావతి ఆమె పెద్ద కుమారుడు వీరాపురం సునీల్, భార్య కీర్తన, చిన్న కుమారుడు సీమోన్, మనవరాలు తనుషా, మనవడు చర్విక్‌లు ఆశ్రమంలోని నిరాశ్రయులకు, వృద్ధులకు ఒక రోజు భోజనం పెట్టాలన్న ఉద్దేశ్యంతో తనూష పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దీంతో ఆశ్రమం ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా ఆ బిడ్డకు శుభాకాంక్షలు తెలియజేసి కుటుంబసభ్యులకు అభినందనలు తెలిపారు.

ఏపి నాయిబ్రాహ్మణ సేవా సంఘం అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా రమేష్‌బాబు

రమేష్‌బాబు

తాడిపత్రిటౌన్, నవంబర్ 11 ప్రభాతవార్త

ఏపి నాయిబ్రాహ్మణ సేవా సంఘం అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా రమేష్‌బాబు ఏకగ్రీవంగా ఎంపిక య్యారు. గుంటూరులో నాయి బ్రాహ్మణ రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశం నాయి బ్రాహ్మణ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌బాబును నాయి బ్రాహ్మణ సేవా సంఘం అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎంపిక చేయడం పట్ల అనంతపురం జిల్లా నాయి బ్రాహ్మణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్ప టూరి బాల గురుస్వామి నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నాయి బ్రాహ్మణులకు అందుబాటులో ఉండి వారి సమస్యలు ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

డ్రైనేజి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జె.సి

తాడిపత్రిటౌన్, నవంబర్ 11 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని యల్లనూరు రోడ్డు బైపాస్‌లో గుజరాత్ నుంచి వచ్చిన స్పెషల్ డ్రైనేజీ టీం చేస్తున్న డ్రైనేజి పనులను మంగళవారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆయన వారికి తెలియచేశారు. ఆయన వెంట పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు. విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై చర్యలు తీసుకోండి ఎమ్మార్వో గాండ్లపెంట ప్రభాతవార్త నవంబర్ 11 మండల కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎమ్మార్వో విధి నిర్వహణకు ఆటగాం కలిగించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో బాబురావు పేర్కొన్నారు అయితే సోమవారం నాడు వీసి కార్యక్రమంలో బిజీగా ఉన్నా ఎమ్మార్వో మల్ మీద పల్లి గ్రామానికి చెందిన రామాంజనేయులు గెజిటెడ్ సంతకం కోసం వచ్చాడని అతను ఎవరో నాకు తెలియకపోవడంతో సంతకం పెట్టలేదని ఆధార్ కార్డ్ ఒరిజినల్ తీసుకురామనడంతో ఒరిజినల్ లేదని సదరు వ్యక్తి వాదించగా నేను సంతకం పెట్టానని ఎమ్మార్వో పేర్కొన్నారు అయితే రామాంజనేయులు జరిగిన సంఘటనను వీడియో చిత్రీకరించి వైరల్ చేయడంతో కార్యాలయ సిబ్బంది అతనిపై చర్యలు తీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు

అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తులు అరెస్ట్

యల్లనూరు, నవంబర్ 11 ప్రభాతవార్త

యల్లనూరు మండలం బుక్కాపురం క్రాస్ వద్ద అక్రమంగా మద్యం తరలిస్తున్న తిమ్మంపల్లి గ్రామానికి చెందిన బియ్యం ప్రవీణ్‌కుమార్‌రెడ్డితో పాటు మరో ఇద్దరు వ్యక్తులను మంగళవారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు. అక్రమంగా మద్యం తరలిస్తున్నారన్న సమాచారం మేరకు ఎస్ఐ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 60 మద్యం బాక్సులతో పాటు బొలెరో వాహనం, ఒక షిఫ్ట్ డిజైర్ కారును స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

మాజీ మంత్రి రఘువీరారెడ్డికి వెడ్డింగ్ ఇన్విటేషన్ అందజేసిన - రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

ఇన్విటేషన్ అందజేస్తున్న దృశ్యం

రాప్తాడు, నవంబర్ 11 ప్రభాతవార్త

తన సోదరుడు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి కూతురి ఈ నెల నవంబర్ 23న వివాహానికి రావాలంటూ మాజీ మంత్రి వర్యులు రఘువీరారెడ్డికి రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆహ్వానిం చారు. ఆయన నివాసంలో కలిసిన తోపుదు ర్తి ప్రకాష్ రెడ్డి వెడ్డింగ్ ఇన్విటేషన్ అందజేశారు. కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కోరారు.

సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్యను కలిసిన సిపిఐ నేతలు

సిపిఐ రాష్ట్ర కార్యదర్శితో శింగనమల సిపిఐ నేతలు

శింగనమల, నవంబర్ 11 ప్రభాతవార్త

భారత కమ్యునిస్టు పార్టీ నూతన రథసారధి సిపిఐ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశానికి హాజరైన సందర్భంగా ఆయనను జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ , సిపిఐ మండల కార్యదర్శి మధు యాదవ్, సిపిఐ మండల సహా కార్యదర్శి చేనేత మధు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

నలుగురు ఏసీటీవోలుకు డీసీటీవోలుగా పదోన్నతి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 11 ప్రభాతవార్త

రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖలో ఏసీటీవోలుగా పనిచేస్తున్న నలుగురు అధికారులకు డీసీటీవోలుగా పదోన్నతి కల్పిస్తూ ఆ శాఖ కమిషనర్ ఎ.బాబు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. అందులో తాడిపత్రి సర్కిల్ లో పనిచేస్తున్న పి.జిలాన్ భాష డీసీటీవో పదోన్నతిపై చిత్తూరు సర్కిల్2 కు , హిందూపురం సర్కిల్ లో పనిచేస్తున్న ఎస్. పోతలయ్య డీసీటీవో పదోన్నతిపై పులివెందుల సర్కిల్ కు, హిందూపురం సర్కిల్ లో పనిచేస్తున్న ముసుగు అనిల్ కుమార్ డీసీటీవో పదోన్నతిపై అనంతపురం సర్కిల్ 2 కు, హిందూపురం సర్కిల్‌లో పనిచేస్తున్న డి. విజయలక్ష్మి డీసీటీవో పదోన్నతిపై చిత్తూరు సర్కిల్ 2 సర్కిల్ కు బదిలీ అయ్యారు. నూతన అధికారులు త్వరలో కొత్త స్థానాల్లో జాయిన్ కానున్నారు.

శ్రీ భక్త కనకదాసు జయంతిని విజయవంతం చేయండి

మాట్లాడుతున్న కురువ సంఘం నేతలు

శింగనమల, నవంబర్ 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని రామస్వామి దేవాలయం వద్ద ఈ నెల 16వ తేది ఆదివారం ఉదయం 9:30 గంటలకు శ్రీ భక్త కనకదాసు జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రతి గ్రామంలోని కురుబ కులస్త

చదవుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగాలు కల్పించాలన్నదే మా లక్ష్యం

- ఎంపీ అంబికా, ఎమ్మెల్యే దగ్గుపాటి - అంబికా, దగ్గుపాటి ఫౌండేషన్స్ ఆధ్వర్యంలో మహిళలకు ఉద్యోగ మేళా.వచ్చే జనవరిలో 100కంపెనీలతో జాబ్ మేళా నిర్వహిస్తా ము దగ్గుపాటి...మహిళలకు మెరుగైన అవకాశాలు కల్పించేలా చూస్తామన్న ఎంపీ అంబికా.

అనంతపురం రూరల్, నవంబర్ 11 ప్రభాతవార్త:

అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాలో చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగాలు కల్పించాలన్నదే.. తమ ప్రభుత్వం లక్ష్యమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలో అంబికా ఫౌండేషన్, దగ్గుపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన మెగా జాబ్ మేళాకు మంచి స్పందన కనిపించింది. బెంగళూరు సమీపంలోని హోసూర్ కు చెందిన టాటా ఎలక్ట్రానిక్స్ కంపెనీ ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళాలో మొత్తం 300 మంది ఆన్లైన్ ఆఫ్లైన్ విధానంలో ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. వాల్మీకి భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఉద్యోగాలు సాధించిన వారికి నియామక పత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ప్రత్యేకంగా చొరవ తీసుకొని ఈ జాబ్ మేళాకు శ్రీకారంచుట్టారన్నారు. టాటా ఎలక్ట్రానిక్స్ వంటి కంపెనీ అనంతపురం వచ్చి జాబ్ మేళా నిర్వహించడం సంతోషంగా ఉంద న్నారు. మొదటి నుంచి అనంతపురం అంటే ఒక కరువు ప్రాంతమని, వెనుక బడిన ప్రాంతమని గుర్తింపు ఉండేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి వలన అనంతపురం జిల్లాను హార్టికల్‌లో దేశంలోనే నెంబర్ వన్ గానిలపార న్నారు. ఇప్పుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యపరంగా జిల్లాను దేశంలోనే నెంబర్ వన్ గా నిలిపేందుకు కృషి చేస్తున్నా రన్నారు. ఇక్కడ చదువుకున్న ప్ర తి ఒక్కరికి ఉద్యోగాలు రావా లన్నదే తమ ప్రభుత్వం లక్ష మ న్నారు. గతంలో ఆర్ట్స్ కళా శాల లో జాబ్ మేళా నిర్వహించి 3000 మందికి ఉద్యోగ అవకా శాలు కల్పించామన్నారు. వచ్చే జనవరిలో 100 కంపెనీలతో 5వే ల మందికి ఉద్యోగాలు వచ్చే వి ధంగా మెగా జాబ్ మేళా నిర్వ హిస్తున్నట్లు చెప్పారు. మరోవైపు ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ మా ట్లాడుతూ మహి ళలకు ఉద్యో గాలు కల్పించాలన్న ఉద్దేశ్యంతోనే ఈ జాబ్ మేళా నిర్వహించినట్టు చెప్పారు. ఇక్కడ ఎంపికైన వారికి 19 వేల రూపా యల వేతనంతో పాటు ఉచితంగా వసతి, భోజనం, ఇతర రవాణా సౌకర్యా లుక ల్పించబడతాయన్నారు. 10 నుంచి డిగ్రీ, డిప్లొమా వరకు చేసిన వారికి అర్హతగా నిర్ణ యించినట్టు తెలిపారు. టాటా ఎలక్ట్రానిక్స్ వంటి కంపెనీల్లో పని చేస్తే సీని యార్టీ పెరిగి వారికి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానానికి వెళ్తాం్నారు.

జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే.

పార్టీ కోసం కష్టపడిన అందరికీ పదవులు

- 13వ తేదిన జరగనున్న ప్రమాణ స్వీకారోత్సవాన్ని విజయవంతం చేయండి - పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు - ఎమ్మెల్యే సునీతను కలిసిన పరిశ్రమల అభివృద్ధి బోర్డు సభ్యుడు వెంకటనారాయణ - ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించిన ఎమ్మెల్యే సునీత

అనంతపురం రూరల్, నవంబర్ 11 ప్రభాతవార్త:

పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి కమిటీల్లో స్థానం ఉంటుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. నియోజకవర్గంలోని గ్రామ, పోలింగ్ బూత్, యూనిట్, క్లస్టర్, మండల పార్టీ కమిటీలను ఎంపిక చేసిన నేపథ్యంలో ఈనెల 13న ప్రమాణస్వీకారోత్సవం ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి తన క్యాంప్ కార్యాలయంలో మండల, క్లస్టర్ నాయకులతో ఆమె సమావేశం నిర్వహించారు. 13వ తేదిన అనంతపు రం బైపాస్, కక్కలపల్లి క్రాస్ లోని ఆర్ కన్వెన్షన్ నందు జరిగే సమావేశానికి నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ కమిటీలలో ఎంపిక చేయబడిన సభ్యుల ంద రూ వచ్చేలా చూడాలన్నారు. పార్టీ కోసం కష్టపడిన అందరికీ కమిటీల్లో చోటు ఉంటుందన్నారు. పార్టీ అధిష్టానం కూడా ఐవీఆర్ఎస్‌తో పాటు వివిధ మార్గాల్లో అన్ని పరిశీలించిన తర్వాతనే కమిటీలు ప్రకటిస్తోందన్నారు. కార్యకర్తలు జై కొట్టిన వారికే పదవులు ఉంటాయన్నారు. భవిష్యత్ లో ఈ కమిటీలు ఎలా పని చేయాలన్నది కూడా ఈ వేదిక ద్వారా దిశానిర్దేశ్యం చేస్తామన్నారు. ప్రమాణ స్వీకారోత్సవం అత్యంత ఘనంగా జరగాలని శ్రేణులకు సూచించారు.

ఎమ్మెల్యే సునీతను కలిసిన పరిశ్రమల అభివృద్ధి బోర్డు సభ్యుడు వెంకటనారాయణ :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బో ర్డు సభ్యునిగా నియమింపబడిన భూమే వెంకటనారాయణ ఎమ్మెల్యే పరిటాల సునీతను మర్యాదపూ ర్వకంగా కలిశారు. క్యాంప్ కార్యాల య ంలో ఆమెకు పుష్పగుచ్చాలు అం దజేసి తనకు పదవి వచ్చేలా చేసిన ందుకు కృత జ్ఞతలు తెలిపారు. పార్టీ నాపై ఉంచిన బాధ్యతను సమర్థ వంతంగా నిర్వహిస్తానన్నారు. పార్టీలో ఇలాంటి పదవులు వస్తుంటాయని.. దీనిని అలంకారంగా కాకుండా ప్రభు త్వానికి మంచి పేరు తీసుకొచ్చేలా పని చేయాలన్నారు. రాప్తాడు నియోజ కవర్గంలో పరిశ్రమల అభివృద్ధికి మీ వంతుగా కృషి చేయాలని సూచించారు.

పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

70మంది అర్హులకు ఇళ్ల మంజూరుపత్రాలు పంపిణీ

కూటమి ప్రభుత్వంలో పార్టీలకు,కులాలకు అతీతంగా అర్హులకు ఇళ్ల మంజూరు అందజేసిన ఎమ్మెల్యే రాజు

మడకశిర టౌన్ నవంబర్ 11 ప్రభాతవార్త.

కూటమి ప్రభుత్వంలో పార్టీలకు కులాలకు అతీతంగా పేద ప్రజలకు పిలపట్టాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీ రాజు.ప్రతిపేదవాడికి ఉండే ఏకైక కల సొంతిల్లు ఆ సొంతిల్లు మరి కొన్ని రోజుల్లో తాము పొందబోతున్నారు అనే వార్త తెలియగానే వారి కళ్లల్లో మెరిసే ఆనందం వర్ణనాతీతం.ఎం.ఎస్.రాజు తమ నియోజకవర్గ ప్రజల కళ్లల్లో అలాంటి ఆనందాన్నే నింపారు. మంగళవారం మడకశిర మున్సిపాలిటీ పరిధిలోని సొంతిల్లు లేని పేదలు 70 మందికి సొంతింటి కలను ఎం.ఎస్.రాజు నిజం చేశారు. పీఎం ఏవై 2.వీ క్రింద 70మందికి ఇళ్లను మంజూరు చేస్తూ పత్రాలను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందించారు. ఈనెల 12న సదరు ఇళ్లకు భూమిపూజ నిర్వహించి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించనున్నారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న తమ కలను సాకా రం చేసిన ఎమ్మెల్యేకు లబ్ధిదా రులు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మ న్ నరసింహ రాజు. కౌన్సిలర్ ఉమా శంకర్. తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన లబ్ధిదారులకు ఇల్లు పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాజు

ఉరవకొండలో షిఫా ప్రథమ చికిత్స కేంద్రం సీజ్

- ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో డాక్టర్ ఈ.బి.దేవి - నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తుండటంతో చర్యలు

ఉరవకొండ, నవంబర్ 11 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని ప్రైవేటు బస్టాండు ప్రాంతంలోగల షిఫా ప్రథమ చికిత్స కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికా రులు మంగళవారం సీజ్ చేశారు. ప్రథమ చికిత్స కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా వైద్యం అందిస్తున్నారని జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇటీవలి కాలంలో అనేక పిర్యాదులు రావడంతో డీఎంహెచ్‌వో డాక్టర్ ఈ.బి.దేవి స్పందించారు. సాయంత్రం ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో అక్కడ యాంటిబయాటిక్ ఇంజక్షన్లు, మందులు, సెలెన్ బాటిళ్లను గుర్తించారు. పైగా ప్రథమ చికిత్సకు సంబం ధించి పొందిన అనుమతుల సర్టిఫికేట్ కాలపరిమితి ముగిసినా రెన్యూవల్ చేసుకోలేదని గుర్తించారు. దీంతో ఆర్ఎంపీ ఎం.ఖాజాపీరాను మందలించి నోటీసు జారీ చేసి వెంటనే ప్రథమ చికిత్స కేంద్రాన్ని సీజ్ చేయించారు. నిబంధనలకు విరుద్ధంగా వైద్యం అందిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాట మాడితే క్రిమినల్ చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. కాగా పట్టణంలోని జానకిరామయ్య ఆసుపత్రిని తనిఖీ చేసిన డీఎం హెచ్‌వో డాక్టర్ ఈ.బి.దేవి యాజమాన్యానికి మెమో జారీ చేశారు. సదరు ఆసుపత్రిపై కూడా పీజీఆర్ ఎస్‌లో పలు ఆరోపణలతో కూడిన పిర్యాదులు రావడంతో ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో డెమో నాగరాజు, హెచ్ఈ ఈవో త్యాగరాజు, డిప్యూటీ హెచ్ఈవో గంగాధర్ సిబ్బంది పాల్గొన్నారు.

షిఫా ప్రథమ చికిత్స కేంద్రం సీజ్ చేయిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ ఈ.బి.దేవి

జానకిరామయ్య ఆసుపత్రిను తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌వో

విద్యా బోధనలో విభిన్నతను చాటాలి

- జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు

అనంతపురం సిటీ, నవంబర్ 11 ప్రభాతవార్త

విద్యా బోధనలో విభిన్నతను జోడించాలని జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు సూచించారు. జెఎన్‌టియుఏ ఆడిటోరియంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విసి సుదర్శన్‌రావు మాట్లాడుతూ.. విద్యా బోధనలో కంటెంట్ ఎంతో కీలకమని సూచించారు. క్వాలిటీ విద్యాబోధనను విద్యార్థులకు అందించాలన్నారు. కళాశాలకు గుర్తింపు తీసుకొచ్చేలా చూడాల్సిన బాధ్యత అధ్యాపకులపైనే ఉందన్నారు. అధ్యాపకులు సబ్జెక్ట్ నాలెడ్జిని పెంపొం దించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులను బాధ్యతా యుతమైన పౌరులుగా తీర్చి దిద్దడంలో అధ్యాపకులు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. సమసమాజ నిర్మాణానికి అధ్యాపకులు మూల స్తంభాలని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ కృష్ణ య్య మాట్లాడుతూ.. ప్రతి వ్యక్తి జీవితంలోనూ ఉపాధ్యా యుల పాత్ర ఉంటుం దన్నా రు. ఈ సందర్భంగా పలు వురు ఆచార్యులు, ప్రిన్సి పాల్స్, ఎన్ ఎస్ఎస్ వాలం టీర్లుతో పాటు పలువురికి అవార్డులను అందించారు. కార్యక్రమంలో డిఏపి ఆచార్య సత్యనా రాయణ, విసి ఓఎస్ డి దేవన్నతోపాటు మాజీ వైస్ ఛాన్స్‌లర్ రంగ జనార్ధన్, యూనివర్సిటీ డైరెక్టర్లు, పలు కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

మాజీ విసి రంగ జనార్ధన్‌కు అవార్డును అందిస్తున్న విసి సుదర్శన్‌రావు

సర్దార్ 150యూనిటీ మార్చ్‌ను విజయవంతం చేయండి

- ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, నవంబర్ 11 ప్రభాతవార్త

ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న యూనిట్ మార్చ్‌లో భాగంగా కదిరి పట్టణంలో ఈ నెల 15న శనివారం నిర్వహించే పాదయాత్రలో నియోజకవర్గంలోని యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాల క్రీడల మంత్రిత్వ శాఖ, మై భారత్ సత్య సాయి జిల్లా పరిపాలన శాఖ, ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి, సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే సర్దార్ 150 పోస్టర్లను మంగళవారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ.. కదిరి పట్టణంలో ఈనెల 15వ తేదీన ఎన్టీఆర్ సర్కిల్ నుండి పాదయాత్రను ప్రారంభించడం జరుగుతుందని ఈ యూనిటీ మార్చ్ ఏక్ భారత్ ఆత్మనిర్భర్ కోసం నిర్వహించబడుతుందని భారతదేశ ఐక్యత కోసం పటేల్ చేసిన కృషికి స్ఫూర్తి స్మరించుకోవడం కోసం ఈ యూనిటీ మార్చ్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో మై భారత సత్యసాయి జిల్లా పోగ్రామ్ కోఆర్డినేటర్ జి.శ్రీనివాసులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాటి జీవన్ కుమార్, ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు పూల బొకేను అందజేస్తున్న జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీనివాసులు

ద్వంద్వ విధానాలతో అడుగడుగునా మోసం

-కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న చంద్రబాబు కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య

అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 11 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో ద్వంద్వ విధానాలతో ముందుకు సాగుతూ ప్రజలను మోసం చేస్తోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య మండిపడ్డారు. మంగళవారం అనంతపురం సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు సంపద సృష్టిస్తామని ప్రజలను నమ్మబలికిన చంద్రబాబు ప్రభుత్వం ఇప్పుడు ఆ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టే పనిలో నిమగ్నమైందన్నారు. పారిశ్రామిక రంగాన్ని పెద్దల చేతుల్లోకి అప్పగిస్తూ, పేదరిక నిర్మూలన అంటూ కల్లిబల్లి మాటలు చెబుతున్న చంద్రబాబుకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. నిరుద్యోగ సమస్యను పూర్తిగా రూము మాపుతామని, 20 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని మహానాడులో హామీ ఇచ్చిన చంద్రబాబు, లోకేష్ ప్రజలను మోసము చేశారని గుజ్జుల ఈశ్వరయ్య మండిపడ్డారు. వాస్తవాలు దాచిపెట్టి మభ్యపెడుతున్నారని విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టుల పేరుతో ప్రజలను మభ్యపరుస్తున్నారు సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించకపోగా సాధ్యం కాని పోలవరం, బనకచర్ల ప్రాజెక్టులు తెరమీదకి తెచ్చి ప్రజలను మభ్యపరుస్తున్నారని అన్నారు. నాలుగు కిలోమీటర్ల టన్నెల్ తవ్వడానికి 4 ఏళ్లు పడితే, బనకచర్లలో 27 కిలోమీటర్ల టన్నెల్ తవ్వడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ఆచరణ సాధ్యం కాని ప్రాజెక్టుకు రూ. 81 వేల కోట్లు కేటాయిస్తామని చెప్పే చంద్రబాబుకు గాలేరు-నగరి, హంద్రీనీవా, తెలుగు గంగా, గుండ్రేవుల, రాయలసీమ ఎత్తిపోతల పథకాలు గుర్తుకురావడం లేదని ఎద్దేవా చేశారు. హంద్రీనీవా పథకానికి పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి చివరి ఆయకట్టుకు నీరు ఇవ్వాలని డిమాండు చేశారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరంగా మార్చేకుట్ర.....మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడానికి చంద్రబాబు ప్రభుత్వం పూనుకోవడం దారుణమన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీలు నడపడం సాధ్యం కాకపోతే అధికారులు పదవులకు రాజీనామా చేయాలని ఈశ్వరయ్య డిమాండు చేశారు. రూ. 8 వేల కోట్ల ఖర్చు పెడితే ప్రభుత్వ మెడికల్ కాలేజీలు సజావుగా నడుస్తాయని, ఎస్ సి, ఎస్ టి, బిసి పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు ఉచితంగా సీట్లు లభిస్తా యని గుర్తు చేశారు. పవన్ కళ్యాణ్‌పై విమర్శలు పవన్ కళ్యాణ్ తిరుపతి పర్యటనలో ఎర్రచందనం స్మగ్లర్లను అణచివేస్తామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఎర్రచందనం దొంగలను జనసేనలో చేర్చుకుంటూ అణచివేత మాటలు మాట్లాడటం ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు. కూటమి ప్రభుత్వంపై దండయాత్ర ప్రకటించిన సిపిఐ.రైతాంగం, కార్మికులు, విద్యార్థులు, మహిళా వర్గాలు ఇచ్చిన హామీలు అమలు చేయని కూటమి ప్రభుత్వంపై రాష్ట్రవ్యాప్తంగా దండయాత్ర చేపడతామని ఈశ్వరయ్య ప్రకటించారు. 14 గంటల పని దినాలు తిరిగి ప్రారం భిస్తామన్న ప్రకట నను ఆయన తీవ్రంగా ఖండిం చా రు. రాయలసీమ రైతులను విస్మరించిన కూటమి ప్రభుత్వం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్..... రాయల సీమ రైతులను ఆదుకో వడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్ ఆరోపించారు. తడిసిన ధాన్యం కొంటామని చెప్పి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదన్నారు. పప్పుసె నగ, కందులు, వరి వంటి పంటల కొరకు వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు.విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి. జాఫర్, జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి, సహాయ కార్యదర్శులు సి.మల్లికార్జున, జె. రాజారెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు బి. కేశవరెడ్డి, పి.రామకృష్ణ, జి.గోపాల్, ఎన్.శ్రీరాములు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య

దేశాభ్యుదయానికి కృషి చేసిన మౌలానా అబుల్ కలామ్ అజాద్

- ఘనంగా మౌలానా అబుల్ కలామ్ అజాద్ జయంతోత్సవం

పామిడి, నవంబర్ 11 ప్రభాతవార్త

మహా విద్వాంసుడైన మౌలా నా అబుల్ కలామ్ అజాద్ భార తదేశానికి విద్యాశాఖమంత్రి కావ టం గొప్ప అదృష్టం అని ఆయన అనేక విద్యా సంస్కర ణలు చేసి దేశాభ్యుదయానికి కృషి చేసిన మహోన్నతుడని ముస్లిం సోదరు లు కొనియాడారు. మౌలానా అ బుల్ కలామ్ అజాద్ 138వ జయంతోత్సవాన్ని పుర స్కరించు కుని మంగళవారం పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలో నివాళు లు అర్పించిన ముస్లిం సోదరులు జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని పదేళ్ళు జైలు శిక్షను అనుభవించిన మౌలానా అబుల్ కలామ్ అజాద్ భారత ప్రభుత్వంలో తొలి విద్యాశాఖ మంత్రిగా ప్రజాభ్యు న్నతిని ఆకాక్షిస్తూ దేశాబి వృద్ధికి అనేక సేవలను అందించిన మహనాయుడు అన్నారు. గొప్ప దేశభక్తుడు, వక్త, నిరాడంబరుడు, హిందూ ముస్లింల ఐక్యతకు పాటుపడిన స్వాతంత్ర్య సమరయోధుడు అజాద్ చిరస్మరణీయుడు అంటూ ప్రతిఒక్కరూ ఆయన ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతూ దేశాభివృద్ధిలో బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీ టీసీ సభ్యులు బి.కే.రహీమ్, టిడిపి నాయకులు కొట్టం మాలిక్, మహమ్మద్‌రఫీ, హుసేన్ ఫీర్, బాబా ఫకృద్దీన్, దాదా ఖలం దర్, సిపిఐ నాయకులు రహీమ్, వైసీపీ నాయకులు అబూ సాలెహా, మహబూబ్ బా షా, షేక్షావలి, పాపులు జిలాన్, ఖిల్లా జామియా కార్యదర్శి చన్నవరం జాకీర్, ముఫ్తీ రషీద్, రియాజ్, మౌలా నా ఇలియాజ్, మౌలానా సాధిక్, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలామ్ అజాద్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పకడ్బందీగా స్వామిత్ర సర్వే చేయండి డి,డి,ఓ నాగసాయిలీల

ఆత్మకూరు నవంబర్ 11 ప్రభాతవార్త

ప్రజల నివాస ప్రా ంతాలకు సంబంధించిన తమ ఆస్తిపై పూర్తి హక్కు కల్పించేలా చేపట్టిన స్వామిత్ర సర్వే పకడ్బందీగా పూర్తి చేయాలని పంచాయితీ కార్యదర్శులకు జిల్లా డివిజనల్ అభివృద్ధి అధికారి నాగసాయి లీలా ఆదేశించారు.మంగళవారం మండల కేంద్రంలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులు,వెల్ఫేర్ అసిస్టెంట్‌లతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి డి,డి,ఓ నాగసాయి లీలా హాజరై న్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వామిత్ర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని,స్వర్ణ పంచాయితీ ద్వారా ఇంటి పన్నుల వసూలు సక్రమంగా జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని,వీలైనంత తర్వాగా పన్నులు వసూలు చేయాలని తెలిపారు.గ్రామ పంచాయితీల్లో సాధారణ నిధులు దుర్వినియోగ మవుతున్న నేపథ్యంలో ఇంటి పన్ను వసూళ్ల ప్రక్రియలో పారదర్శ కతకు రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ స్వర్ణ పోర్టల్‌ను అమల్లోకి తీసుకొచ్చిందని పేర్కొన్నారు.సమిత్ర సర్వే ద్వారా ప్రతి ఇంటి యజమానికి యాజమాన్య పత్రం అందిస్తే,ఆ పత్రం వారు ఒక ఆస్తిలాగా ఉపయోగించుకోవచ్చునని తెలిపడం జరిగింది.ప్రతి పంచాయితీ అధికారి ప్రజలకు అందుబాటులో ఉండి ఉత్తమ సేవలు అందించుటకు కృషి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్ర మంలో ఎంపిడిఓ లక్ష్మీనరసిం హ, డిప్యూటి ఎంపిడిఓ సాధి క్‌వలి, పంచాయితీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు,ఉపాధి హామీ పథకం సిబ్బంది.తదితరులు పాల్గొన్నారు.

మండల అధికారుల సమీక్ష సమావేశంలో పాల్గొన్న డిడిఓ

ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

అనంతపురం,

నవంబర్ 11 ప్రభాతవార్త బ్యూరో

డాక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతి సందర్భంగా రాష్ట్ర ముత వల్లీల సంఘం అధ్యక్షులు ఆల్-హాజ్ కే.యం. షకీల్ షఫీ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, పార్ల మెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనా రాయణ, జాయింట్ కలెక్టర్ శర్మ, డిఆర్ఓ మలోల, డిఎండబ్ల్యూఓ రామ్ సుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, అనంతపురం పట్టణంలోని అన్ని మసీదుల ముతవల్లీలు ఇమాములు, ప్రజా సంఘాల నాయకులు, హాజరై ఈ కార్యక్రమానికి జయప్రదం చేశారు

మౌలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహానికి పూల మాలలు వేసిన ప్రజా ప్రతినిధులు, నాయకులు

వైసిపి కార్యాలయంలో ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

అనంతపురం సిటీ,

నవంబర్ 11 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఘన ంగా నిర్వహించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పుర స్కరించుకుని ఆయన చిత్రపటానికి వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, మేయర్ మహ్మద్ వసీం, ఇతర నేతలతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ.. భారత ప్రభుత్వంలో 11 సంవత్సరాలపాటు విద్యా శాఖ మంత్రిగా అబుల్ కలాం పని చేశారన్నారు. విద్యాశాఖ మంత్రిగా అనేక విప్లవాత్మక మార్పులను విద్యా వ్యవస్థలో తీసుకొచ్చారన్నారు. ఈ సందర్భ ంగా ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, వైసిపి నేతలు పాల్గొన్నారు.

అబ్దుల్‌కలాం చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న అనంత, నేతలు

ప్రజలు అందించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించండి..!

- రామ్మోహన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్

రాప్తాడు,

నవంబర్ 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయన్ని శనివారం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు అందించిన దరఖాస్తులలో ఉన్న లోపాలను సరిదిద్ది ఆన్‌లైన్ నమోదు చేయా లని, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ రామ్మోహన్ అధికారులను ఆదేశించారు. దరఖాస్తుల నమోదు ప్రక్రియను పరిశీలించారు. రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. తహశీల్దార్ కార్యాలయంలో ఉన్న అన్ని రకాల దర